
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 3, జులై 2024 16 పేజీలు



# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

16లో..

## నిధుల లేమితో చేతెలేతేస్తున్న

# ప్రత్యేకాధికారులు




2 లో..

- పైసలు లేక పస్తులుంటున్న కార్మికులు
- ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్న జీపీ సిబ్బంది
- పట్టించుకోని అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త : చాలీచాలని వేతనాల నడుమ బిక్కుబిక్కుంటూ కాలం వెళ్ళదీస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు వేతనాలు అందక అర్ధాకలితో అలమటిస్తున్నారు. గత 9 మాసాలుగా వేతనాలు లేకపోవడంతో సిబ్బందిపై ఆధారపడ్డ కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి కొన్ని గ్రామాల్లో నెలకొంది. గత నవంబర్ నెల నుంచి గ్రామపంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదలకు నోచుకోకపోతుండడంతో గ్రామపంచాయతీ ఖజానాలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇదిలా ఉండగా గ్రామాల్లో వివిధ పన్నుల రూపంగా వచ్చిన వచ్చే కొద్దిపాటి నిధులు సైతం ట్రాక్టర్‌ల డిజీల్‌లకు, నీటి నిర్వహణ సరఫరా కోసం వచ్చే విద్యుత్ బిల్లులకు చెల్లింపులు జరుగుతున్నాయి.

జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

## సమగ్ర విచారణకు

# ఆదేశించిన కలెక్టర్



2లో..

- కదలని అధికార యంత్రాంగం
- ధ్వంసం అవుతున్న నిషేధ ఆజ్ఞ బోర్డులు
- దృష్టి సారించని క్షేత్రస్థాయి అధికారులు
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికారిక వెంచర్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

గుండాల, ప్రభాతవార్త : రోజు రోజుకు పుట్టగొడుగుల్లా అనధికారిక వెంచర్లు పుట్టుకొస్తూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలోనే ఉండడంతో రియలేస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంపై కన్నేశారు. తొలుత రియలేస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు గ్రామపంచాయతీలకు 1/10వ వంతు భూమిని అప్పనంగా అప్పజెప్పాల్సి ఉంటుందని దొడ్డిదారిని వెతుకుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం



2లో..

భువనగిరి ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య విషంలో ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అన్నారు. డాక్టర్ బిసి రాయ్ జన్మదనోత్సవం, డాక్టర్స్ డే సందర్భంగా భువనగిరి పట్టణంలోని వి కన్వెన్షన్‌లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

## మరో మంత్రి పదవి

# దక్కేనా?

- బలంగా వినపడుతున్న రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పేర్లు
- కార్పొరేషన్ చైర్మన్లు కట్టబెట్టేందుకు కసరత్తు
- పదవుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత





2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో బెర్త్ దక్కని వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈనెల 4న మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపారు. మంత్రివర్గ విస్తరణలో ఎవరికి స్థానం కల్పించాలి అనే విషయమై తీవ్ర చర్చలు చేసిన అనంతరం నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

## నిధుల లేమితో చేతెలేతేస్తున్న ప్రత్యేకాధికారులు

మొదటి పేజీ తరువాయి

ఖజానాలో కాసులు లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించలేక గ్రామాల్లో సర్పంచ్‌ల స్థానంలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేకాదికారులు చేతులెత్తేస్తున్నారు. నెలల తరబడి నుంచి వేతనాలు లేకపోవడంతో తమ జీవన పోరాటాలు ఎలా ముందుకు పోవాలని పలు గ్రామాల్లోని పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసి నిరసనలు వ్యక్తం చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ గోడును జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకున్న సందర్భాలు ఉన్నాయి. జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా .. వాటి పరిధిలో సుమారుగా 1875 మంది కార్మికులు గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వాస్తవంగా నిత్యం గ్రామాల్లో అపరిశుభ్రంగా నెలకొన్న వీధులను, మురికి కాలువలను శుభ్రం చేయడానికి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నా వారి గోస తీర్చే నాధుడే కరువ్వడం గమనార్హం. ఇంతటి సమస్యల సుడిగండంల మధ్య కొట్టుమిట్టాడుతున్న కార్మికుల వేతనాలను చెల్లించేందుకు జిల్లా అధికారుల యంత్రాంగంలో సైతం చలనం కలుగకపోవడం గమనార్హం. కాగా గుండాల మండలంలో గ్రామపంచాయతీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. కాగా .. గతంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్‌ల దయాదక్షిణ్యాలపై ఆధారపడి జీతాలు పొందాల్సి ఉన్న తరుణంలో అప్పటి ప్రభుత్వం ప్రతి నెల 5వ తారీఖు లోపు నామమాత్రంగా ఉన్న వేతనాలను ప్రతి సిబ్బందికి రూ.9,500ల చొప్పున చెల్లించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో నిధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించకలేక ప్రత్యేకాధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. నిత్యం అపరిశుభ్రంగా ఉన్న గ్రామాలను శుభ్రం చేసేందుకు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను చెల్లించేలా సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.








## సమగ్ర విచారణకు ఆదేశించిన కలెక్టర్




మొదటి పేజీ తరువాయి

ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహించడమే కాకుండా తొలుత తహసిల్దార్ కార్యాలయంలో గుంతలుగా పట్టాల మార్పిడి చేసుకుంటూనే అనధికాలంలోనే అవే భూములను నాలా కన్వర్షన్‌లను పొందుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫ్లాట్‌ల విక్రయాలు జరుగుతున్నాయి. యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల మండలం మరిపెడగ గ్రామంలో సుమారుగా 60 ఎకరాల్లో ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహించడమే కాకుండా అధికారిక వెంచర్‌ను మరిపించే తరహాలో రోడ్లను నిర్మించారు. ఈ విషయంపై స్థానికులు కొంతమంది ఉన్నతాధికారులు ఫిర్యాదు చేస్తే సదరు అనధికారిక వెంచర్ల ప్రదేశంలో స్థానిక అధికార యంత్రాంగం నిషేధ ఆజ్ఞల బోర్డులను ఏర్పాటు చేశారు. వెంచర్లు నిర్వహించే వ్యక్తులు తమ పలుకుబడులను ఉపయోగించి స్థానిక అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన బోర్డులను ధ్వంసం చేయడంతో పాటు రోజుకో నామకరణం చేస్తూ బోర్డులను తిప్పేస్తున్నారు. ఈ అనధికారిక వెంచర్‌లో ప్లాట్లు కొన్న లబ్ధిదారులు నెత్తి, నోరు బాధుకోవడమే కాకుండా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే పరిస్థితి ఇదే మండలంలోని వెల్మజాల, అనంతరం గ్రామంలో చోటుచేసుకుంటున్న తెలుస్తుంది. జిల్లా పరిధిలోని ఆత్మకూరు (ఎం), మోత్కూరు, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, ఆలేరు, మోటకొంటూర్, భువనగిరి, తదితర మండలాలో ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఒక వైపు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు గ్రామపంచాయతీకు చెందాల్సిన భూములను సైతం అమ్ముకుంటూ రెండు చేతులా సంపాదన ధ్యేయంగా ముందుకు పోతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌కు అనధికారిక వెంచర్ల పేరుతో క్రయవిక్రయాలు జరుపుతున్న వెంచర్లపై కొరడా ఝులిపించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా రియలేస్టేట్ వ్యాపారులు ఆడిందే ఆట ... పాడిందే పాటగా ప్రభుత్వ నిబంధలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయ వనరులను పూర్తిగా ధ్వంసం చేస్తున్నా జిల్ల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఊరచెరువులో పాటు వడాయిగూడెం గ్రామాల్లో గల కొంతమంది రియలేస్టేట్‌లు ఆక్రమించుకుని దర్జాగా వెంచర్లు నిర్వహిస్తున్న విషయం ఇరిగేషన్ శాఖ అధికారుల విచారణలో స్పష్టమైనప్పటికి రెవెన్యూ అధికార యంత్రాంగం మాత్రం అటువైపు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో చెరువులు, కుంట శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నారని, ఇటీవల వార్త పత్రికలో ప్రత్యేక అనేక వివరాలను, అనేక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని, దీనికి స్పందించిన ఇరిగేషన్ శాఖ ఛీఫ్ ఇంజనీర్ సమగ్ర విచారణ జరపాలంటూ, యాదాద్రి భువనగిరి జిల్లా ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌కు స్పష్టమైన ఆదేశాలను లిఖితపూర్వకంగా జారీ చేశారు. ఇదిలా ఉండగా ... ఫ్యాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్న వెంచర్ నిర్వహకులపై కొరడా ఝులిపించాల్సిన జిల్లా పంచాయతీ అధికారులు సైతం దృష్టి సారించడకపోవడంతో ఒక ఎత్తు అయిన కబ్జా కోరళ్ళ నుంచి చెరువు, కుంట శిక్షం భూములను కాపాడాలంటూ సాక్షాత్తు ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఇటు ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ యంత్రాంగంలో మాత్రం ఏ మాత్రం చలనం గలుగకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధించి అధికారులు అధికారిక వెంచర్ల స్పందించిన చెరువు, కుంట శిఖం భూములను రియలేస్టేట్ వ్యాపారులతో పాటు చెరువు, కుంట శిఖ ఏభూమును ఏ మేరకు స్వాధీనం చేసుకుంటారో వేచిచూడాల్సిందే.

# మరో మంత్రి పదవి దక్కేనా ?

మొదటి పేజీ తరువాయి

కొంతకాలంగా మంత్రివర్గంలో స్థానం పొందేందుకు అశావాహులు ఎదురుచూస్తున్నారు. లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు పూనుకున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఆదిపత్యాన్ని నిలుపుకోవాలంటే పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి పదవులు కట్టబెట్టక తప్పదు. పలువురి ఎమ్మెల్యేలకు మంత్రి పదవులతో పాటు ముఖ్య నాయకులకు కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లాస్థాయిలో పార్టీలో పదవులు ఇస్తేనే అంత సమన్వయంతో కలిసి పని చేసే అవకాశం ఉంటుంది. అన్ని కోణాలలో రాజకీయ సమీకరణలను బేరీజు వేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో పలువురు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించడంతోపాటు కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చేందుకు అధిష్టానంతో చర్చలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కూడా ఢిల్లీ పెద్దలు మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రి పదవి ఇవ్వాలని కోరినట్లు పార్టీ వర్గాల బోగట్ట లోక్సభ ఎన్నికల సమయంలో భువనగిరి లోక్సభ సమన్వయకర్తగా రాజగోపాల్ రెడ్డిని నియమించారు. భువనగిరి లోక్సభ సభ్యుడిగా కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ హర్నిశలు శ్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తారని అధిష్టానము హామీ ఇచ్చినట్లు ఆయన అనుచరులు అంటున్నారు. ఢిల్లీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి తనకున్న పరిచయాలతో మంత్రి పదవిని దక్కించుకునేందుకు కృషి చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తారా అనేది అందరిలో చర్చనీయాంశమైంది. రాజగోపాల్ రెడ్డి మాత్రం తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కూడా మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయనకున్న పరిచయాలతో ఢిల్లీ పెద్దల వద్ద మంత్రి పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాలు నాయక్ చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు ఫలించనుందో ఒకటి రెండు రోజుల్లో తేలనుంది. పిసిసి అధ్యక్ష పదవి ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇస్తారో అందుకు అనుగుణంగా మంత్రివర్గ విస్తరణ కూర్పు చేయనున్నారు. అన్ని సామాజిక వార్గలను పరిగణలోకి తీసుకొని నిర్ణయించచేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు క్యాబినెట్ హోదాలో ఉన్నందున జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మరి ఎవరికి అవకాశం ఇచ్చే వీలుండదని పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కాగా శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంతోమంది పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు అభ్యర్థుల గెలుపుకు నిరంతరము శ్రమించారు. వారి సేవలను ఉపయోగించుకున్నందున కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కే అవకాశం కనిపిస్తుంది. గత ప్రభుత్వం కూడా కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇవ్వడంలో తగిన ప్రాధాన్యత కల్పించిన నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ కూడా కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారికి కార్పొరేషన్ పదవులను కట్టబెట్టినందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో పటేల్ రమేష్ రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎవరికి కార్పొరేషన్ చైర్మనన పదవులు ఇవ్వాలో ముఖ్యమంత్రి, మంత్రులు చర్చించి నిర్ణయం తీసుకుంటున్నారు. మొదటినుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి అంతగా ప్రాధాన్యత ఉండదు. ఒకవేళ ప్రాధాన్యత ఇస్తే మొదటినుంచి కాంగ్రెస్‌లో పనిచేస్తున్న వారు అసంతృప్తిని ప్రకటించే అవకాశాలు ఉండడంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా అసమ్మతి ఏర్పడకుండా ఉండేలా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అధిష్టానం వ్యవహరిస్తుంది. ఇకముందు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటీసీలు, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పెద్ద ఎత్తున స్థానిక సమరంలో పదవులను గెలుచుకునేందుకు మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనం ఎలాంటి పరిస్థితుల్లో డాక్టర్ దగ్గరికి వెళ్లిన గాని డాక్టర్స్ మన ప్రాణాలను కాపాడడానికే శతవిధాల ప్రయత్నం చేస్తారని తెలిపారు. అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారని ఈ సందర్భంగా అన్నారు. డాక్టర్ డే సందర్భంగా డాక్టర్లు అందరూ కూడా తమ కుటుంబంతో ఉత్సాహంగా, ఆటపాటలతో, గడపకుండా కొత్త విషయాలను తెలుసుకునే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. డాక్టర్ గిరిధర్ ప్రసాద్ హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి డిజిటల్ స్క్రీన్ మీద వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ యశోద, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విజయ్ భార్గవ్, కార్యదర్శి డాక్టర్ కృష్ణ చైతన్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహరెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, డాక్టర్ స్నేహ శాంతి, డాక్టర్ చల్లా జయశ్రీ, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు షేక్ హమీద్ పాషా, అంజయ్య, రాంబాబు, జంపాల అంజయ్య, ఎస్పీ ఉపేందర్, ఎస్పీ స్పందన, బండారు జయశ్రీ, లావణ్య, సిస్టర్ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.



## తెలంగాణ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మార్వోకు వినతి ...బిజెవైఎం,బిజెపి

**చింతపల్లి, 2జులై, ప్రభాతవార్త:**

తెలంగాణ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బిజెవైఎం,బిజెపి నాయకులు అన్నారు.మంగళవారం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై చింతపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేఢశారు.ఈ సందర్భంగా బిజెపి చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ,బిజెవైఎం రాష్ట్ర నాయకులు గొడ్డటి మధుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని, గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తుందన్నారు.ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత,నిరుద్యోగుల తరుపు బిజెవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందని అన్నారు.అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేదని,నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.నిరుద్యోగుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, బిజెపి జిల్లా నాయకులు కుకుడారపు రామకృష్ణ,సీనియర్ నాయకులు కోడిదల శ్రీనివాస్,గజ్జ అభినవ్, కుందేల శ్రీశైలం, బినమోని భిక్షం,గడ్డి మహేందర్, పాల్గొన్నారు.

# బీబీనగర్ చెరువకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**: బిజెపి రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్**

*బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త*

బీబీనగర్ పెద్ద చెరువు అలుగులు కింది భాగంలో గత ఏడాది పెద్ద బుంగపడగా నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్ అన్నారు. పెద్ద చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తగత ఏడాది కాలంగా బీబీనగర్ రపజలు వివిధ అధికారులకు వినతిపత్రాలను అంద జేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మరమ్మతులు చేటప్టకపోతే అలుగు కొట్టుకపోయే ప్రమదం ఉందని, నీటి నిలువ సామర్థం తగ్గి ోతుందన్నారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం ఉద్దేశంతో గత ప్రభుత్వం ఎలాంటి ప్రొసిడింగ్స్ లేకుండా కాంట్రాక్టర్‌తో ఒప్పందం లేకుండా బీబీనగర్ చెరువును మినీ ట్యాంకుబండ్‌గా చేస్తామని శంకుస్థాపన పనులు చేయడం జరిగిందన్నారు. చెరువు కట్టను అనుకుని పెద్ద పెద్ద కందకాలు తీసి ఎక్కడికక్కడ వదిలిపెట్టారని, వర్షాలు ఎక్కువ పడితే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. గత పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పనులు ప్రారంభిస్తామని చెప్పినప్పటికీ ఇంత



వరకు అమలు చేయకపోయారన్నారు. చుట్టూ 20 కిలో మీటర్ల మేరకు భూగర్భ జలాలను అందించే చెరువును కాపాడుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. తక్షణమే కలెక్టర్ అత్యవసర పనుల కింద నిధులు మంజూరు చేసి చెరుకు తగిన మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వంగరి వరాంకుశం, ముత్తోజు అశోక్‌చారి తదితరులున్నారు.

## నిరుద్యోగుల సమస్యలపై బిజెవైఎం ధర్నా

*బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త*

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీబీనగర్ మండల కేంద్రంలో బిజెవైఎం మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్ ఆద్వర్యంలో నిరుద్యోగ సమస్యల గురించి మండల తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల ఇంచార్జీ, ఇజల్లా బిజెవైఎం కార్యదర్శి రేగూరి అమరేందర్ మాట్లాడుతూ గ్రూప్-1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1;100 మెయిన్ ఎక్సమ్ అభ్యర్థుల అర్హత పెంచాలని గ్రూప్2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్‌ను ఇవ్వాలి . డిఎస్సీని వాయిదా వేసి మెగా డిఎస్సీని ప్రకటించాలని, నియమాకాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్, బిజెపి నాయకులు పొట్ట నవీన్, పంజాల వంశీగౌడ్, గణేష్‌రెడ్డి, శరత్, అజయ్, అవినాష్, తరుణ్, గణేష్, విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బిజెవైఎం ధర్నా

*చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త*



నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు భాస్కర్, ఆలె చిరంజీవి, చినుకని మల్లేశం, చింతకింది కిషోర్, అంతటి నరేష్, పందుల శరత్, పల్లె వెంకటేశం, శివ మల్లారెడ్డి, వినయ్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, గౌతమ్, శివసాయి, భరత్‌కుమార్, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముందు బిజెవైఎం ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 2 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన మాదిరిగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి మెగా డిఎస్సీని ప్రకటించాలని కోరుతూ బిజెవైఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెలిజాల శ్రీను, కట్కూరి కాంత్, గూడూరి మంజునాథ్‌రెడ్డి, చిలివేరు రాజు, కొంగరి శ్రావణ్, రాపర్తి నవనీత్, మారసాని సాయి, కొగూరి గురునాథ్, గొల్లూరి యశ్వంత్, శివ, బద్దం శివ, నరేష్, శివప్రసాద్ తదితరులున్నారు.

## డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు

*చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా రైతు సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కుక్కల నర్సింహా, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్, ఊదరి నర్సింహా, పస్తం గంగరాములు, వడ్డగోని నరసింహా, వీరమల్ల యాదయ్య, దొనకొండ కృష్ణ, డాకోజు అజయ్, నాగేష్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

*మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త*



జమిర్యాలగూడ మండలం కొత్తగూడెం వద్ద అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న టిఎస్05యుడి5750 నెంబర్‌గల అటో పట్టుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం అద్దంకి నార్కట్‌పల్లి-రహదారిపై కొత్తగూడెం సమీపంలో 100 వాహనం పెట్రోలింగ్‌లో అశోక్‌లేల్యాండ్‌గూడ్స్ క్యారియర్‌లో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో అటో డ్రైవర్ వాహనాన్ని వేగంగా తీసుకెళ్లండంతో వాహనాన్ని వదిలివపెట్టి వెళ్లినట్లు తెలిపారు. వాహనంలో30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రం తూర్పు గూడెం గ్రామానికి చెందిన బండి రాజు గౌడ్ గీత వృత్తిలో భాగంగా తాళ్లు ఎక్కుతుండగా జారి పడడం జరిగింది. తీవ్ర రక్తస్రావం అవడంతో హుటాహుటిన ఆలేరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లాడం జరిగింది. ప్రమాదవార్త తెలుసుకున్నటువంటి గౌడ జనా హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ) నాయకులు హాస్పిటల్‌కి వెళ్లి రాజు గౌడ్‌ను పరామర్శించడం జరిగింది. నిరపేద అయిన రాజు కుటుంబాన్ని కాంగ్రెస్ గవర్నమెంట్ అన్ని విధాల ఆదుకోవాల్సిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## మండల అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయం

**ః జెడ్‌పీ వైస్‌చైర్మన్, ఎంపీడీవో**



హాలియా, ప్రభాతవార్త. జులై 2ః గత ఐదు సంవత్సరాలుగా మండల అభివృద్ధికి ఎంపీపీ, ఎంపీటీసీలు చేసిన సేవలు అభినందనీయమని జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం హాలియా ఎంపీడీవో కార్యాలయంలో 3వ తేదీ నాడు సంవత్సరాల పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ, జెడ్‌పీ వైస్ చైర్మన్ , వైస్ ఎంపీపీ, జెడ్‌పీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అధికారులను, ప్రజాప్రతినిధ/లను సమన్వయం చేసి మండలంలోని అయా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబుయాదవ్; ఉర్లగొండ వెంకటయ్య, రమేష్, అవుల ఎల్లమ్మయాదయ్య, మండల కోఅప్షన్ షేక్ మున్నా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వార్త

# ముగిసిన ఉపాధ్యాయుల బదిలీలు

**నడిగూడెం,జూన్02,(ప్రభాతవార్త :**

జూన్ 6న ప్రారంభం అయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసింది. పదోన్నతులు పొందిన బదిలీ అయిన ఉపాధ్యాయులు కేటాయించిన పాఠశాలలకు వెళ్ళి జాయిన్ అయ్యారు. విధులను నిర్వహిస్తున్నారు. సోమవారంతో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ ముగిసింది. జిల్లాలో 3,700ల మంది ఉపాధ్యాయులకు గాను 2,293 మందికి బదిలీలు, పదోన్నతులు వచ్చాయి. యేండ్ల తరబడి ఎదురుచూస్తున్న వారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. జిల్లా వ్యాప్తంగా 709 మందికి పదోన్నతులు లభించాయి. ఎస్‌జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్‌లుగా 641 మందికి పదోన్నతులు లభించాయి.

912 ఎస్‌జీటీలు బదిలీలు అయ్యారు. స్కూల్ అసిస్టెంట్‌ల నుంచి గెజిటెడ్ హెడ్మాష్టర్‌లుగా 68 మంది, అదేవిధంగా 672 మంది స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు జరిగాయి. 102 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతులు పొందారు. 68 మంది స్కూల్ అసిస్టెంట్‌లు గెజిటెడ్ హెడ్మాష్టర్‌లుగా పదోన్నతి పొందగా ఇద్దరు ఇతర జిల్లాలకు ప్రమోషన్‌పై వెళ్ళారు. 33 మంది జీహెచ్‌ఎంలు ఇతర జిల్లాల నుంచి సూర్యాపేట జిల్లాకు వచ్చారు. జిల్లా వ్యాప్తంగా 641 మంది ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు వచ్చాయి. 16 మంది ఎస్‌జీటీలు ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్నారు. లోకల్‌బాడీలో 625 మందిలో 320 మంది ఎస్‌జీటీలు ఉండగా, 305 మంది అప్‌గ్రేడ్ అయ్యి తెలుగు పండిట్, హిందీ పండిట్‌లు పీఈటీలుగా ఉన్నారు. వీరికి స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు వచ్చాయి. విధుల్లో చేరారు. విద్యాశాఖ అధికారులు నిరంతరం శ్రమించి సబ్జెక్ట్ వారీగా సీనియార్టీ ప్రకారం జాబితాలను రూపొందించి రోస్టర్ పాయింట్‌లు కేటాయించి పారదర్శకంగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి గావించారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కొరత ఎట్టకేలకు తీరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బదిలీలు, పదోన్నతులు పూర్తి గావించడంతో ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి


**కోదాడ (ప్రభాతవార్త):**

ఎస్సీ వర్గీకరణ సాధనకై జూలై 7న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే దీక్షకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బప్పులకూరి నాగరాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్షా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామని చెప్పి నేటికీ 10 ఏండ్లు గడుస్తున్న వర్గీకరణ చేపట్టకుండా కమిటీల పేరిట కాలయాపన చేస్తుందని విమర్శించారు. నాడు అధికారంలో ఉన్న, నేడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి లేదని కేంద్రంలో ఉన్న రెండు పార్టీలు మాదిగలను మోసం చేశాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జూలై 7న చేపట్టబోయే దీక్షకు మాదిగ, మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్దేల రాంబాబు, సీనియర్ నాయకులు కర్ల సుందర్ బాబు, చీమ శ్రీను, ఇటికల మధు, హుస్సేన్ లాజర్, పంది వేణు, గోపి, రవి, సాయి,బ్రహ్మం,సంజయ్, నాగరాజు, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సమిష్టిగా పోరాడుదాం

**కోదాడ (ప్రభాతవార్త):**



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజేహెచ్-143 సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న ప్రభుత్వం.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకట్ నారాయణ, కమిటీ సభ్యులు ఏబీఎన్ గాంధీ, జీటీవీ సైదులు, హెచ్‌ఎంటీవీ పూర్ణ, ఎన్టీవీ రాము, టీన్యూస్ లక్ష్మణ్, గుండు మధు, సైదులు, శ్రీకాంత్, మహమూద్, కుర్రా రామారావు, పవన్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీహరి, అశోక రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరబండ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

**కోదాడ ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని కొమర బండలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సామాజిక కార్యకర్త గోవిందా నవీన్ మంగళవారం మున్సిపల్ కమీషనర్, ఇరిగేషన్ అధికారులకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులో త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని డ్రైనేజీల్లో మురుగు పేరుకొనిపోయిందని, పారిశుద్ధ్యం నిర్వహణ సరిగా లేదని, మహిళలకు షీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు సమస్యలతో పాటు సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టవలసి ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతా రామకృష్ణ, కందుల శ్రీరాములు, కూరపాటి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాయలంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళశారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు గట్టు శ్రీనివాస్, గేల్లా రాజేంద్ర ప్రసాద్, కొల్లు వీరయ్య, నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

**నడిగూడెం,జూన్02,(ప్రభాతవార్త :**



స్థానిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో మంగళవారం రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా తెల్లబెల్లి, కాగిత రామచంద్రాపురం, సింగిల్‌విండో కార్యాలయాల్లోకూడా అభిప్రాయ సేకరణ చేశారు. పలువురు రైతులు ఐదు ఎకరాలలోపు ఉన్న వారికి రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం అందజేయాలని సూచించారు. మరికొందరు రైతులు పది ఎకరాలలోపు ఉన్న వారికి రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. పలువురు డైరెక్టర్‌లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా అధికారులు రికార్డు చేసుకున్నారు. రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని డీసీఏవో శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ ఆనంద్, ఏవో రాజు, సింగిల్‌విండో చైర్మన్‌లు కే.రామారావు, రాజేష్, వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు రాములు, డైరెక్టర్‌లు ,తదితరులు పాల్గొన్నారు.

# రజితోత్సవాలను విజయవంతం చేయాలని ప్రచారం

**నడిగూడెం,జూన్02,(ప్రభాతవార్త :**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే దండోరా రజితోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రచారం చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వాల్‌పోస్టర్‌లు, కరపత్రాలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రజితోత్సవాలకు తరలి రావాలని కోరారు. సమస్యల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం,జూన్02,(ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రధాన రహదారి నుంచి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. వర్షాలు కురిసినప్పుడు బురదమయంగా మారి గుంతల్లో నీర నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. నిత్యం సదరు రహదారి గుండా తహసీల్దార్, ఎంఈవో, వెలుగు, ఈజీఎస్, కార్యాలయాలకు ప్రజలు వివిధ పనుల నిమిత్తం వెళ్ళి వస్తుంటారు. కేజీబీవీకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్ళి వస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సతీష్ కోరారు.

# దేవరకొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దాం

ఫోటో రైటప్: దేవరకొండ 4,5

పదవికే విరమణ సమాజ సేవకు విరమణ లేదు

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జులై 02, ప్రభాతవార్త:**

అందరూ కలిసి పనిచేసి దేవరకొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండలో మంగళవారం ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ అధ్యక్షతన జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పదవికే విరమణ సేవకు కాదన్నారు. 5 సంవత్సరాలుగా ఎంపిపి, వైస్ ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసిలు పార్టీలకతీతంగా ప్రజాహితం కోసం పని చేశారని తెలిపారు. అధికారులు విధుల పట్ల బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, సాగునీరుపై అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. అందరూ గ్రామాల ప్రగతికి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. ఎంపిపి, వైస్ ఎంపిపి, జెడ్పిటిసిల పదవీకాలం ముగియడంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



అంతకుముందు ఐదేళ్ళ పదవికాలంలో ఎదురైన అనుభవాలను అందరూ సభలో పంచుకున్నారు. అనంతరం ఎంపిపి నల్లగాసు జాను యాదవ్, వైస్ ఎంపిపి సుభాష్‌గౌడ్, జెడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్‌గౌడ్, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుదర్శన్‌రెడ్డి, తహశీల్దార్ సంతోష్ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపిపి పల్లా నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు అన్ని జిల్లా కార్యాలయాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలి



-ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణలు శుభ్రంగా ఉండాలి

-ముఖ్యంగా టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచాలి

-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 2:** ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాలలో బుధ, గురువారాలు రెండు రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈ విషయమై జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కార్యాలయాలలో శానిటేషన్ సరిగా ఉండటం లేదని, టాయిలెట్లు సరిగా లేవని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేందుకుగాను ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. శనివారం నాటికి అన్ని కార్యాలయాలలో పూర్తి పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని, వచ్చే సోమవారం జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమం అనంతరం తనతో పాటు, అదనపు కలెక్టర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అన్ని కార్యాలయాలతో పాటు, బయట ఉన్న కార్యాలయాలలో సైతం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా శానిటేషన్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సెక్షన్ విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతీలాల్, జిల్లా ఇన్ఫార్మాటిక్ అధికారి గణపతి రావు, ఆయా విభాగాల పర్యవేక్షకులు తదితరులు హాజరయ్యారు. కాగా టేలి కాన్ఫరెన్స్‌కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులందరూ హాజరయ్యారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





-చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు

-బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి

-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 2:** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కన్-10 కార్యక్రమంలో మాట్లాడుతూ.. జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరికి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బీ డిఎస్పీ రమేష్, డిసిఆర్‌బి డిఎస్పీ సైదా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సక్కుబాయి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త



# మత్స్యకారులను ఆదుకోవాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:**



గత ప్రభుత్వ హయాంలో జరిగిన చేప పిల్లల పంపిణీ, ప్రస్తుత టెండర్ల విషయంపై సమీక్ష చేసి తగు చర్యలు తీసుకోవాలని, ముదిరాజ్ మత్స్యకారులను ఆదుకోవాలని చైతన్య వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ ముదిరాజ్, నీలం సైదులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల మత్స్యశాఖ కమిషనర్ ప్రియాంకకు చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, కే.శ్రీనివాస్, ఆర్.లక్ష్మయ్య, ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండ్ విడుదల చేయాలని వినతిపత్రం అందజేత

**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాఖీ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శ్రీకాంత్, బుడగ భరత్, శ్రీకాంత్, లోహిత్ రెడ్డి, కర్నాట శివ, మేకల అనిల్, శివ రుద్ర ఆనంద్, బిల్లా నాయక్, వేణుగోపాల్, శివరాం, నవీన్, వెంకన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలి

**చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త** చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐద్వా మండల అధ్యక్షులురాలు అవ్వారు రామేశ్వరీ డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్ సిహెచ్‌సిలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకముందే వైద్యులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు బత్తుల జయమ్మ, దొడ్డ అండాలు, మున్సిపల్ కార్యదర్శి ఎండి.హార్జియా బేగం, చింతకింది శారద, పంతంగి శోభారాణి, సురేఖ తదితరులున్నారు.






# నెర్మెట గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్దరించాలి

...సిపిఎం మండల సహాయ కార్యదర్శి ధనుంజయగౌడ్

చండూరు,2జూలై,(ప్రభాతవార్త):

గతంలో నెర్మట గ్రామానికి విద్యార్థులు, ప్రజల కోసం వేసిన ఆర్టీసి బస్సును రద్దు చేశారని, తిరిగి పునరుద్దరించాలని సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు.ఈ మేరకు నల్లగొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్‌కు విద్యార్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగాచండూరు మండల పరిధిలోని మారుమూల ప్రాంతాలైన గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉదయం మాల్‌నుండి నెర్మట, సాయంత్రం నల్లగొండ నుండి నెర్మట వచ్చి మాల్‌కు ఆర్టీసి బస్సు సౌకర్యం ఉండేదని ఆ బస్సు రద్దు చేశారని,వెంటనే పునరుద్దరించాలని అన్నారు.బస్సులు నడవకపోడంతో చండూరు మండల ప్రాంతంలో ఆయా గ్రామాల విద్యార్థులు విద్యకు దూరమై వారి భవిష్యత్తు అందకారంగా మారుతుందని అన్నారు.బస్సు సౌకరం లేకపోవడం వల్ల కొందరు మండల కేంద్రంలో ఉండే ప్రభుత్వ విద్యా సంస్థలను కాదని దూర ప్రాంతానికి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి



ఏర్పడిందన్నారు.తమ గ్రామానికి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొంపెల్లి నాగేశ్వరి,జెర్రిపోతుల స్నేహ,వాణి,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



..తహసీల్దార్‌కు వినతి

చండూరు,2జూలై,(ప్రభాతవార్త):

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర పిలుమేరకు మంగళవారం చండూరు మున్సి పాలిటీలో స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.అనంతరం బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పథంలో నడుస్తుందని హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు.వారి మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరుపున నిరుద్యోగుల తరుపున బిజెవైఎం గత కొన్ని ఏండ్లుగా పోరాటాలు చేస్తుందని, అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని ఆరోపించారు.గ్రూప్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిపై చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ,25వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించాలని,అన్ని నియామకాల్లో మహిళాఅభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్,కానిస్టేబుల్ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్నిరద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు పేర్ల గణేష్, బిజెపి సెక్రటరీ భూతరాజు వేణు, సంగెపు సాయి,మల్లేష్ రాజు,శివ,తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

..పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్

చండూరు,2జూలై,(ప్రభాతవార్త):




చండూరు మున్సి పాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని , వెంటనే జీతాలు చెల్లించాలని మున్సి పల్ కార్యాలయం ముందు కార్మికులు మంగళవారం రెండవరోజు సమ్మె కొనసాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపర్తి చిన్న వెంకన్న,కార్యదర్శి కత్తుల సైదులు,ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, కోశాధికారి నాగరాజు, కలమ్మ, చంద్రమ్మ, అలివేలు, రమణమ్మ,యాదయ్య, రమేష్,ముత్తమ్మ, జంగయ్య,రజిత, బక్కమ్మ, దానయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం

చండూరు,2జూలై,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు రైతుబంధు పథకంపై రైతులు యొక్క తమ అభిప్రాయాలు ,సూచనలను తెలియజేయడానికి సంఘం అధ్యక్షులు ,డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు వారియొక్క అభిప్రాయాలను సూచనప్రాయంగా తెలియజేయగా, రాతపూర్వకంగా తీసుకుని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి సహకార అడిట్ అధికారి,డిప్యూటి రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్,మునుగోడు ఫీల్డ్ సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్,వంగూరి విజయకృష్ణ,మండల వ్యవసాయ అధికారి రేవతి,చండూరు మండల క్లస్టర్ ఏఈఓలు,పాలకవర్గ సభ్యులు,సంఘం సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మణెమ్మ మృతి బాధాకరం

..పిఏసిఎస్ చైర్మన్ జాలా నరసింహారెడ్డి

చందంపేట,2జూలై,(ప్రభాతవార్త):



చందంపేట మండలం పెద్దమూల గ్రామానికి చెందిన సహకార బ్యాంకు డైరెక్టర్ కలిమెల మణెమ్మ మృతి బాధాకరం అని చిత్రియాల పిఏసిఎస్ జాలా నరసింహారెడ్డి అన్నారు.అనారోగ్య కారణంగా మృతి చెందిన మణెమ్మ భౌతికదేహానికి ఆయన మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి అన్నివిధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట ట్రాన్స్ కో ఏఈ చందు నాయక్,మండల అధ్యక్షులు బద్యానాయక్,మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, సహకార బ్యాంకు డైరెక్టర్ అంకులయ్య,గ్రామశాఖ అధ్యక్షులు బండేల వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

## పద్మనాయక్ వెలమ సంఘం కార్యాలయ భూమి పూజ

చింతపల్లి,2జూలై,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో పద్మ నాయక్ వెలమ మర్రు వంశీయుల సంఘం కార్యాలయానికి ఆ సంఘం నాయకులు మంగళవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో కార్యాలయం ఏర్పాటు,ఫంక్షన్ హాల్ నిర్మాణపనులు చేపడతామని అన్నారు.మర్రు వంశస్థుల ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు కుల సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలపతిరావు,ప్రధాన కార్యదర్శి మర్రు పాండు రంగారావు, వెలమ కులసంఘ నాయకులు,కమిటి మెంబర్లు ,కులస్తులు పాల్గొన్నారు.

## దేశంలో మోదీ సర్కార్ విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారుః ఎస్ఎఫ్ఐ

**హాలియా, ప్రభాతవార్త, జూలై 2ః** దేశంలో మోదీ సర్కార్ విద్యా రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు.మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేపర్ లీకులు, స్కామ్లు, పరీక్షల రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందని నిజాలను బిహార్ ఏర్పాటు చేసిన నీట్ తేల్చిందని , లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని, నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. దేశంలో పాఠశాలల మూసివేతను అపాలని, ప్రైవేటు, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ చేయాలన్నారు. రాష్ట్రంలో కూడా ప్రైవేటు కార్పోరేట్ ఫీజుల దందా నియంత్రణ చేయాలని ఈనెల 4వ తేదీన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేస్, సాయి, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మర్రిగూడ,2జూలై,(ప్రభాతవార్త):

రాష్ట్ర కార్యబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మర్రిగూడ మాజి ఎంపిటిసి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటపేట బాలయ్య కోరారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వెనుకబాటుకు గురైన మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.ఎంపి ఎన్నికల్లో సవాల్‌గా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించడంలో కీలక పాత్రవహించారని తెలిపారు.పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించి మంత్రి పదవిని కట్టబెట్టాలని బాలయ్య కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి,దామర సత్తయ్య,సిరిపంగి శ్రీనివాస్,లపంగి కృష్ణ, మారగోని మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలి

**నార్కట్‌పల్లి, జూలై 2 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కనీస మద్దతు ధరలు ధరలు ప్రజలకు అనుకూలంగా లేవని, పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని, వాటిని వెంటనే సవరించి కనీస మద్దతు ధర చట్టం చేయాలని సిపిఐ(ఎం) రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, ఆపార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కనస మద్దతు ధర చట్టం చేయాలని కోరుతూ రైతు సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిపిఐ(ఎం) రైతు సంఘం ఆధ్వర్యంలో నార్కట్పల్లి మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు, బ్యానర్లతో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసి మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ తరహాలో ధరల నిర్ణయక కమిషన్ లో అన్ని పంటలకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, వ్యవసాయంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించడం కోసం పార్లమెంటులో చట్టం చేయాలని అన్నారు.సజన్ మొదలైనప్పటికీ రైతులకు రైతు బంధు, రైతు భరోసా పడక



రైతులు ప్రైవేటు ఫైనాన్స్‌లలో అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చి ంతపల్లి బయ్యన్న, రైతు సంఘం జిల్లా నాయకులు ఐతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, యాదగిరి రెడ్డి, దండు నాగరాజు, శ్రీను, అలుగుబెల్లి లింగారెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సంస్థ టూర్‌కి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**నార్కట్‌పల్లి, జూలై 2 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి (స్వాన్ ) సంస్థ తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

పాఠశాలలోని విద్యార్థులు ఏ రంగంలో కూడా వెనుక బడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో స్వాన్ సంస్థ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానాధ్యాపకులు రాములు సహకారంతో 50 మంది విద్యార్థులను ప్రముఖ పర్యావరణ సంస్థ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ కేంద్ర బిందువు ఎర్త్ సెంటర్‌ని విజిట్ చేశారు. ఆ సంస్థ ఫౌండర్ లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉన్నతస్థాయికి ఎలా చేరుకోవాలో, మానవ విలేవలు, పర్యావరణమును ప్రస్తుత సమాజంలో పీడిస్తున్న అంశాలపై రిసోర్స్ పర్సన్స్‌తో విద్యార్థులకు చక్కని ఆహ్లాదకరమైన ప్రదేశంలో భోజనం ఏర్పాటు చేసి తరగతులు చెప్పిస్తూ, ఇటువంటి విద్యార్థులు ఎంత మంది వచ్చినా అర్త్ లీడర్స్‌గా చేయడం కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.విద్యార్థుల అభివృద్ధి కొరకు స్వాన్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం పట్ల గ్రీన్ రెవోల్యూషన్ సంస్థ వ్యవస్థాపకులు లీలి లక్ష్మారెడ్డి దంపతులు అభినందించి వారిని సన్మానించారు.తమకు ఇటువంటి అనుభవాలను, మంచి విషయాలను తెలియజేసేందుకు స్వాన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమాన్ని స్వాన్ కోఆర్డినేటర్ దామెర ఉదయ్ కుమార్ సమన్వయం చేయగా సభ్యులు ప్రశవణ్, నవీన్, నరసింహ, అంజిరెడ్డి , విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలసంఘం నూతన పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, జూలై 02, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామపాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలలో సంఘం చైర్మన్ దాసరి సైదులు, పాలకవర్గ సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన చైర్మన్ సైదులు, డైరక్టర్లు మెట్టు ఇందిరమ్మ, మెట్టు ఎల్లమ్మ, ఎడ్ల మల్లయ్య, పటేల్ అమృతారెడ్డి, పొలిమెర పర్వతాలు, పాకాల యాదయ్య, వలిగొండ యాదయ్య, మామిడి శ్రీనులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు



పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి సంఘం అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. తమ సంఘాలను బలోపేతం చేస్తూ తిర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవుల సుందర్, మెట్టు వెంకటేశం, వలిగొండ సత్యనారాయణ, మెట్టు నాగశంకర్, మెట్టు నర్సింహ, గంధం రాజ్‌కుమార్, నందిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దండోర రజితోత్సవాలను విజయవంతం చేయాలి

**చిట్యాల, జూలై 02, ప్రభాతవార్త:**

మాదిగ మాదిగ ఉపకులాల దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ టిఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి పోలేపల్లి సత్యనారాయణ అన్నారు. కార్యక్రమానికి సంబంధిత కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈనెల ఏడవ తేదిన ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరగబోయే మాదిగ మాదిగ ఉపకులాల దండోరా రజతోత్సవాలని జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లి నగేష్ మాదిగ, బరాల వెంకన్న మాదిగ, జిట్టా స్వామి మాదిగ, జిట్టా సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యవృత్తి ఎంతో విశిష్టమైనది



**చిట్యాల రూరల్, జులై 02, ప్రభాతవార్త:** వైద్యవృత్తి ఎంతో విశిష్టమైనదని, రోగులకు సేవచేసే గుణం ఒక్క వైద్యులకు మాత్రమే ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లిలోని ఆర్ఎంపి వైద్యులు గంగాపురం సత్య నారాయణ, చిట్టిపోలు రాజశేఖర్‌లను పలువురు గ్రామస్తులు పూలమాల వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను బహుకరించి శుభా కాంక్షలు తెలియజేశారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి వైద్యులు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు కొయగూర నర్సింహ, సింగిల్‌విండో డైరక్టర్ దోర్నాల రామచంద్రం, మాజీ ఉపసర్పంచి చెరుకు ప్రవీణ్, దేవాలయ మాజీ చైర్మన్ గోపగోని నర్సింహ, నాయకులు బొడిగె అంజయ్య, చెరుకు రామలింగం, గండూరి గోవర్ధన్, పెద్దగోని అంజన్ కుమార్, మిద్దెల మధు, బొడిగె సాయికుమార్ పాల్గొన్నారు.




## నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని వినతి


**చిట్యాల, జూలై 02, ప్రభాతవార్త:**




నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలంటూ భారతీయ జనతా యువమోర్చా బిజెవైఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు వినతి పత్రం అందజేసిన వారిలో బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గరిషె, నరేష్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, మండల అధ్యక్షులు చెన్నోజు సాయికిరణ్‌చారి, మల్లేష్, ధనంజయ్ రవివర్మ, మనిచందు, బెల్లి నరేష్, జూబ్లీ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసి అందజేత

**చిట్యాల రూరల్, జూలై 02, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరికుప్పల ఎల్లయ్య కుమారుడు వరికుప్పల కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయాన్ని ఆపార్టీ నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే స్పందించి సిఎం సహాయ నిధి నుండి రూ. 2లక్షల ఎల్‌వోసిని మంగళవారం బాధితుడి తండ్రి ఎల్లయ్యకు అందజేశారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉపసర్పంచి ఆవుల రమేష్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అధినేతను కలిసిన మాజి ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, జూలై 2 ప్రభాతవార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, భువనగిరి మాజి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్ హౌస్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కొందరు నాయకుల మోసపూరిత వాగ్దానాల మాయలో పడి ప్రజలు పార్టీని ఓడించారని, వారి కుట్రలను తిప్పి కొట్టి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన సూచించినట్లు వారు తెలిపారు.



# రైతుల పండించే పంటలకు కనీస మద్దతు ధర చట్టం తేవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ ంలో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో మద్దతు ధర చట్ట ం చేయాలని కోరుతూ నిరసన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను నట్టే ట ముంచిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రైతు పంటలకు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50శాతం కలిపి మద్దతు ప్రకటించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా రైతు పెట్టిన పెట్టు బడి ఖర్చును తగ్గించి చూపి మద్దతు ధర ప్రకటించడం సరైందికాదన్నారు. ఆంధ్రప్రదేశ్, కరా ్నటక, కేరళ తరహాలో రాష్ట్రంలో ధరల నిర్ణయాక కమీషన్ వేసి రాష్ట్ర ంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ మొదలవుతుంది కాబట్టి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కౌలుదారుల కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, పాశం వీరబాబు, రేపాకుల మురళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, దుగ్గి వేణు, శ్రీను, సాంబయ్య, వెంకన్న, సైదులు, భిక్షం, వెంకటయ్య య్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- ఎమ్మెల్యే బాలు నాయక్**

**చందంపేట,2జులై,ప్రభాతవార్త:** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చందంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చందంపేట మండలంలో త్రాగునీరు. విద్యుత్, విద్యా వైద్యం, రవాణా తదితర విభాగాలతో పాటు వివిధ అంశాలపై ప్రజా పరిషత్ సభ్యులు, సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 4 తరువాత ఎంపిటిసి, ఎంపిపి, జెడ్పీటిసిల పదవి కాలం ముగియనుండటంతో ప్రత్యేక అధికారుల పరిపాలన ఉంటుందని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు. త్వరలో నక్కలగండి, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టులను పూర్తి చేసి చందంపేట మారుమూల ప్రాంతాల్లో అంబాభవాని, పొగిళ్ల , కంబాలపల్లి లిఫ్టు ఇరిగేషన్‌లను పూర్తి చేసి సాగునీరు రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం జెడ్పీటిసి, ఎంపిటిసిలకు పదవి కాలం ముగియనుండటంతో వారినుద్దేశించి మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల కాలంలో ప్రజలు మీకు మంచి అవకాశం కల్పించారని, ఇకముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు




వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తూ ఎంపిపి, వైస్ ఎంపిపి ,జెడ్పీటిసి ఎంపిటిసిలు కోఆప్షన్ సభ్యులు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారి శాలువా కప్పి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మి, మండల తహసీల్దార్ ,ఎంపిపి పార్వతి చందునాయక్, వైస్ ఎంపిపి జాలె ప్రేమలత నరసింహారెడ్డి, జెడ్పీటిసి బుచ్చి లచ్చిరాం నాయక్, పిఏసిఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్; మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్యానాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి,2జులై,ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చింతపల్లి ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కమిటి సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటి సభ్యులను అభినందనలు తెలిపి ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరి భవాని పవన్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వైస్ ఎంపిపి యాదిగౌడ్, మాజి సర్పంచ్ ముచ్చర్ల గిరి అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్యగౌడ్, కొండల్, శ్రీనివాస్‌రెడ్డి, మాజి జెడ్పీటిసిలు హరినాయక్, రవి నాయక్, కాయితి జితేందర్, దాసరి శ్రీనివాస్‌యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, మాస భాస్కర్, ఎంపిటిసి సదానందం, ఉజ్జిని నరేందర్‌రావు, శత్రజ్ఞరాజు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, వెంకట నరసింహారెడ్డి గుండ్లపల్లి నర్సి రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జాంగీర్‌పాషా, ఎండి సలీం, రియాజ్ పాషా, గోవిందు రవి, వివిద పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం




**తుర్కపల్లి ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి, తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వ్యాపార సముదాయాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్రాంతి షెడ్డు నిర్మాణానికి, జగియా తండాలో సీసీ రోడ్డు పనులకు, వాసాలమర్రి గ్రామంలో 3 మల్టీపర్పస్ భవన నిర్మాణాలకు, గంధమల్ల గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పీఎసిఎస్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. రైతు భీమా, రైతు బంధు పలు సంక్షేమ పథకాలకు రైతులకు యధావిధిగా అందజేస్తామని అన్నారు. రైతులకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు నాయక్, పలుగుల నవీన్ కుమార్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్ రెడ్డి, ఏడీఏ పద్మావతి, ఏవో దుర్గేశ్వరి, ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోగా డిఎస్సీ ప్రకటించి ఉద్యోగ భర్తీ చేయాలి



**చిట్యాల, జులై 02, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీని ప్రకటించి ఉద్యోగ భర్తీ చేయాలనీ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. సంఘం చిట్యాల మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వెంటనే మెగా డిఎస్‌సి, గ్రూప్స్ సంబందించిన ఉద్యోగాలన్నింటిని వెంటనే భర్తీ చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది కానీ, ఇప్పటి వరకు స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది ఉద్యోగాల కోసం గత ప్రభుత్వం కూలిపోయిన కూడా ఉద్యోగాలు కల్పించలేకపోతుంది. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు జిట్టా రమేష్, వడ్డగాని మహేష్, అవిశెట్టి కిరణ్, సురేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# జటంగి సైదులు ఆధ్వర్యంలో ఆర్ఐ భవానికి వినతిపత్రం అందజేత



**కేతేపల్లి, జులై 02, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల యువ మోర్చా అధ్యక్షులు జటంగి సైదులు ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ భవానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కానుంచి ఇంతవరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నిరుద్యోగులను పట్టించుకోకపోవడం బిజెవైఎం కేతేపల్లి మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు అండగా ఉంటామని జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పిందన్నారు. అదేవిధంగా నిరుద్యోగుల కోసం యువమోర్చా ఎప్పుడు అండగా ఉండి వాళ్ళను ఆదుకునేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు అనిత, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చేనేని జాను, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, మాజీ మండల అధ్యక్షులు చెరుకు రోశయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగయ్య, భూత్ అధ్యక్షులు శేఖర్, శ్రీను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కంటిచూపు ఉంటే ప్రపంచాన్ని జయించొచ్చు

**డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి**

**చిట్యాల రూరల్, జులై 02, ప్రభాతవార్త:** కంటిచూపు సక్రమంగా ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చని ప్రతి ఒక్కరూ కళ్ళ సమస్యలపై దృష్టి సారించాలని ఉమ్మడి నల్లగండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఏప్రిల్ నెలలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) సౌజన్యంతో ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్‌రెడ్డిల జ్ఞాపకార్థం ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మోగా కాటరాక్ట్ (కంటి శుక్లం) శస్త్ర చికిత్స వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మంగళవారం మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డితో కలిసి ఆయన కళ్ళజోడును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ కుమార్, బత్తుల సత్తయ్య గౌడ్, గోపగోని నరసింహా గౌడ్, బుస్సు శ్రీనివాస్, బొబ్బల చంద్రారెడ్డి, బత్తుల వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి






**- ఆరోగ్య మహిళ కార్యక్రమం ఆకస్మిక తనిఖీ**
**- ప్రజా పాలన సేవా కార్యక్రమం పరిశీలన**
**- విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలని సూచన - కలెక్టర్**

**నూతనకల్,2జులై,ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించి,వ్యాధులబారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను పరిశీలించి,సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించి రోగాలబారిన పడకుండా కాపాడాలని ఆశావర్కర్లకు సూచించారు. రోగులతో మాట్లాడి వైద్యసంబందిత విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని, ఔషధాలయాన్ని, రికార్డులను పరిశీలించారు. ఔషదాలయంలో అన్ని రకాల వ్యాధులకు సంబందించిన మాత్రలు,టీకాలు సరిపడా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన చికిత్సను అందించి,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విదంగా జాగ్రత్తవహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని,తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతన్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తుల నమోదు వివరాలు తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి టీచర్లు,ఆయాలు సమయపాలన పాటించి మెనూ ప్రకారం పోషక పదార్థాలను గర్భిణీలు,చిన్నారులకు అందించాలని అన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.అధికారులంతా సమయపాలన పాటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడివో సునీత,వైద్యాధికారి కీసర అశ్రిత,మండల వైద్యాధికారి రాములు నాయక్,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, ఉపాద్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని ప్రచార ఆర్భాట కార్యక్రమంగా మార్చొద్దు

**- బిజెపి మండలాద్యక్షుడు విజయ్‌కుమార్**



**నేరేడుచర్ల జూలై 2 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రచార ఆర్భాట కార్యక్రమంగా మార్చకుండా సమస్యలు పరిష్కరించే వేదికగా ఉండాలని నేరేడుచర్ల బిజెపి మండలాద్యక్షుడు పారధనబోయిన విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రభుత్వాలు మారినపుడల్లా కొత్త కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి తర్వాత వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ప్రజావాణి కూడా ప్రజలు ఎదుర్కొనే అన్ని రకాల సమస్యలను అధికారులు స్వీకరించి టైం బాండ్ ప్రకటించి పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలన్నారు. దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ ఆద్వర్యంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, చిలకరాజు కరుణాకర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు చింతలచెరువు సతీష్, దళిత మోర్చా అద్యక్షులు ఉప్పెల్లి ప్రవీణ్, నాయకులు మాలోతు రామునాయక్, చెంచల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల మోత

## - ప్రైవేట్ బడుల్లో మౌలిక వసతుల జాడేది




దేవరకొండ, జులై 02, ప్రభాతవార్త:

కొత్త విద్యాసంవత్సరం మొదలైతే చాలు ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్యాలు భారీగా ఫీజులు వసూలు చేసే పనిలో పడిపోతున్నాయి. ఓవైపు భారీగా ఫీజులు వసూళ్ళు చేస్తున్నప్పటికి వారు కల్పిస్తున్న మౌలిక వసతులు మాత్రం అంతంతే అన్నట్లుగా ఉంటుంది. నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికి వీరి దూకుడుకు కళ్ళెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**మౌలిక వసతుల జాడేది?**

విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా లోపాల పుట్ట బయటపడే పరిస్థితి ఉన్నాయి.

**ఇరుకైన భవనాలు...** జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజవర్గ పట్టణాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఇరుకైన భవనాలలోనే నిర్వహిస్తునానరు. 80శాతం స్కూళ్ళ పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదులలోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోను సెక్షన్ వారిగా విభజిస్తూ భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని దేహదారుద్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికి పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్‌లోనే గడిపేస్తూ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదివే ముఖ్యం అన్నట్లు పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటుంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి.

**అరకొర వసతులు,...** ఓవైపు యదేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు కనీసం వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగాత్మక పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి. అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి, కానీ చాలా ప్రైవేట్ బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ప్రతి బడిలోను గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్‌లోనే ఏర్పాటు చేస్తూ లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్ని పాఠశాలలో వాటి జాడే ఉండడంలేదు. ప్రైవేట్ బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడం వందలాదిమంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికి వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారిగా ఏర్పాటు చేస్తున్నప్పటికి ఇవి ఏమాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. చాలా ప్రైవేట్ పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతూరు కూడా సరిగా లేని బడులు చాలా చోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సేఫ్టి సర్టిఫికేట్‌లు కూడా ఉండటం లేదు.

**అంతంతే టీచర్ల జీతాలు...** ప్రైవేట్ పాఠశాలల్లో భారీగా రకరకాల పేర్లతో ఫీజులు వసూళ్ళు చేస్తున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి చట్ట విరుద్ధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి. ఎన్నో రకాలుగా ఫీజులు వసూలు చేసుకుంటూనే ఎన్నో రకాలుగా ఫీజులు వసూలు చేసుకుంటూనే అందులో పనిచేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బిఈడి, పీజిలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సకాలంలోనే ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పదిరోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేట్ బడుల్లో పనిచేసే చాలా మంది టీచర్లకు పిఎఫ్, ఆరోగ్యభీమా, వంటి సౌకర్యం కూడా ఉండడంలేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ప్రైవేట్ టీచర్లు చెప్పలేనని ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇక విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో పాఠశాలలో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చినప్పటికి తమను ఆపేది ఎవరంటూ పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్ట రాజ్యాంగా ముందుకెళ్తున్నాయి. పేరెంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి.



**సమగ్ర చట్టం తీసుకురావాలి**
**ముదిగొండ రామదాస్**
**తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు**

ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యాంగా అధిక ఫీజులను వసూలు చేస్తూ వివిధ రకాల పేర్లతో భారీ స్థాయిలో ఫీజులు దండుకుంటున్నారు. పాఠశాలల ప్రాంగణంలోనే బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా పాఠశాలలు ఈ తంతను కొనసాగిస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ దారునంగా ఉంది. కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఇరుకైన భవనాలలో తరగతులు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టెట్ అర్హత సాధించిన వారిని టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేట్ టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పేస్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య భీమా, వంటి సౌకర్యాలు కల్పించాలి. నిబందనలు పాటించని స్కూళ్ళ అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి.

**అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి**
**జరుపుల జగన్ నాయక్**
**టిఎన్ఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా మౌలిక వసతులు కల్పించకుండా ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

## అక్రమంగా ఇసుక తరలిస్తేకఠిన చర్యలు అర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారంతహశీల్దార్ హరిబాబు, మిర్యాలగూడ రూరల్ నరేష్‌కుమార్‌తో కలిసి తడకమళ్ల, తక్కెళ్లపాడ్ గ్రామాల్లో అక్రమ ఇసుక తరలింపుపై ట్రాక్టర్ల యాజమానులు, డ్రైవర్లకు అవగాహన కల్పించి మాట్లాడారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే ట్రాక్టర్‌లు సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషరిగిశర్మ, పంచాయతీ కార్యదర్శులు పాక రాజశేఖర్‌యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త

నిరుద్యోగుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం అధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రంఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంమాదిరిగానే నిరుద్యోగులకు మొండిచెయ్యి చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, బిజెవైఎం జిల్లా నాయకులు శ్రీకాంత్, బిజెవైఎం పట్టణ ప్రధానకార్యదర్శి నవీన్, శంకర్, బిజెవైఎం పట్టణ కార్యదర్శి అజయ్‌కుమార్, బిజెవైఎం మండల నాయకులుబిక్షపతి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థికి 'చింతరెడ్డి' అర్థికసాయం

మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కుంచం శివ జెఈఈలో 211వ ర్యాంక్ సాధించి బాంబే ఐఐటిలో సీటు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శివ ఉన్నత చదువుల కోసం మంగళవారం సిహెచ్అర్ ఫౌండేషన్ తరుపున జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ. 20వేల అర్థికసాయం అందజేశారు. ప్రతిష్టాత్మక బాంబే ఐఐటిలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమని, సంపద కన్నా విద్య విలువైందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగాలయాదమ్మశ్రీనివాస్, గార్లపాటి సతీష్‌రెడ్డి, నాగేందర్, అంజనేయులు, అంజయ్య, రవి, ఎల్లయ్య, గోపి, శేఖర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, నాగేందర్‌బాబు తదితరులుపాల్గొన్నారు.



## రైతు సంఘం అధ్వర్యంలో ధర్నా

మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త

కనీసం మద్దతు ధర గ్యారెంటి చట్టం అమలు చేయాలని కోరుతూ మంగళవారం మిర్యాలగూడ రైతుసంఘం అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వదిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డిలు మాట్లాడుతూ బిజెపి పదేళ్లకాలంలో పలు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకుకుట్రలు చేస్తుందని అరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నల్లచట్టాలను పూర్తిగా రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. పోరాటంలో చనిపోయిన రైతులకుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్రకమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, పరశురాములు, వినోద్‌నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రొండి శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధనా, రామ్మూర్తి, సైదులుతదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి: బీజేవైఎం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి తహసిల్దార్ కార్యాలయం వద్దా నిరుద్యోగ ధర్నా నిర్వహించారు. అదే సమయంలో జిల్లా పరిషత్ కార్యాలయానికి నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రావడంతో యువ మోర్చా కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను అడ్డుకొనేందుకు ప్రయత్నించగా తీన్మార్ మల్లన్న పక్కనే ఉన్న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లడంతో కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో కార్యకర్తలకు,



పోలీసులకు మధ్య తోపులాటలు జరగగా కొంతమంది కార్యకర్తలను అరెస్టు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిరుద్యోగ సమస్యలపై మాట్లాడాలని, నిరుద్యోగుల పేరు చెప్పుకొని ఎమ్మెల్సీ అయినా తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు నినాదాలు చేయడంతో వారితో కొద్దిసేపు మాట్లాడారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కొలిచెలిమ మల్లికార్జున్, మంగు నరసింహారావు, శ్రీధర్, కడారి కృష్ణ, కొత్త మహేందర్, రావుల సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ, బీజేపీ నాయకులు నల్ల నర్సింగరావు, చంద మహేందర్, పాదరాజు, ఉమా శంకర్ రావు, వైజయంతి, నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## సేద్యం చేసే భూములకే రైతు భరోసా నిధులు కేటాయించాలి

గుండాల ప్రభాతవార్త:




సేద్యం చేసిన 10 ఎకరాలలోపు భూములు కలిగిన రైతులకే రైతు భరోసా నిధులను జమ చేయాలని మెజార్టీ రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం గుండాల సింగిల్ విండో ఆవరణలో సంఘం అధ్యక్షులు లింగాల బిక్షం గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా(రైతుబంధు) పథకంపై రైతుల సలహాలు, సూచనలు అభిప్రాయాలు సేకరణ గురించి మహాసభ నిర్వహించారు. గత ప్రభుత్వం భూములు ఉన్న రైతులందరికీ రైతు బంధు పథకం వర్తింపజేసిందన్నారు. సంఘం అధ్యక్షులు లింగాల బిక్షం గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండిన ప్రతి గింజకు మద్దతు ధర ఎలా వర్తిస్తుందో, దున్నిన ప్రతి ఎకరానికి, సాగు చేస్తున్న భూములకు రైతు భరోసా(రైతుబంధు) వర్తింపజేయాలని కోరారు. ఈ ప్రత్యేక మహాజన సభ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగమణి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, పాలకవర్గ సభ్యులు ఎగమాటి విద్యాసాగర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, మందడి రామకృష్ణారెడ్డి, అంగిడి బక్కయ్య, పొన్నగాని అంజయ్య గోల్కొండ సువర్ణ, పాలడుగు చిన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో.. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్‌ను జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మాట్లాడుతూ.. భువనగిరి మండల వాసి అయిన ర్యాకల శ్రీనివాస్ చేస్తున్న ప్రజాసేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ తరపున డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ సింగల్ వింగో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏవి కిరణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ప్రకారం జాబు క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోని జాబు క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు విడుదల చేస్తామని ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి రూ. 4వేలు వెంటనే అమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, లచ్చీరం, మల్లేశం, వెంకటేశం, రమేష్, రవి, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సూదగాని కిరణ్ గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన కలకుంట్ల సుభద్రమ్మ మరణించడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు కలకుంట్ల బాలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. సూదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి, గజం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో గ్రామీణ వైద్యులకు సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి పలువురు గ్రామీణ వైద్యులను చేనేత శాలువాతో సత్కరించారు. రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మొదటగా దేవత మూర్తులకు పూజ చేసినాంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని గ్రామీణ వైద్యులకు అందజేసి చేనేత శాఉలవాతో సత్కరించారు. సన్మాన గ్రహీతలు, గ్రామీణ వైద్యులు ఆంజనేయులు, చంద్రశేఖర్, సంతోష్, కిషన్ సింగ్, జ్ఞానేందర్, శ్రీనివాసులు, దివకార్, రవీందర్, సురేష్, శ్రవణ్, రాజు తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమంలో బెజుగం నాగభూషణం, మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, బెజుగం చంద్రశేఖర్, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సత్కరిస్తున్నందుకు ఉప్పల రమేష్‌ను ప్రశంసించారు.

# రాజాపేట మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి రాజీనామా

## –వ్యక్తిగత కారణాలతో పార్టీని వీడుతున్నట్లు గొంగిడి సునీతకు లేఖ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిచ మండల పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఆయన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేఖను పంపారు. కేవలం వ్యక్తిగత కారణాల వల్లనే పార్టీని వీడుతున్నట్లు ఆయన చెప్పారు. పార్టీ పెద్దలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు తనని ఎంతో ఆదరించారని ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంలో లేఖలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మంగళవారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేస్తూ అక్రమ కట్టడాలకు గురవుతున్న ప్రభుత్వానికి సంబంధించిన క్రాస్ సంస్థ వారి స్థలంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతించాలని కోరారు.

## నేడు హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్

**హుజూర్‌నగర్‌రూరల్ జూలై 2 ప్రభాతవార్త:**



నేడు హుజూర్‌నగర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించనున్నా రు. మధ్యాహ్నం 1.30 గం.లకు పట్టణ పరిదిలోని రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న క్రిస్టియన్ స్మశానవాటిక పనులను పరిశీలిస్తారు. సాయంత్రం 4.30 గం.ల కు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న మినీ స్టేడియం స్థల పరిశీలన చేయనున్నారు. సాయంత్రం 5 గం.లకు హుజూర్‌నగర్ ముని ్సపాల్టీలో టియుఎఫ్ఐడిసి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# వెలిశాలలో వన మహోత్సవం

తిరుమలగిరి ప్రభాతవార్త:



మండలంలోని వెలిశాల గ్రావ ంంలో మంగళవారం వన మహోత్స వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుధా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లాజర్, మండల పంచాయతీ అధికారి మారయ్య, ఏపీఓ లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్లా, గ్రామపంచాయతీ ఫీల్డ్ అసి స్టెంట్ గ్రామ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 3న జరిగే కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డి) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులందిరకీ ఫ్రీ బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు, ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్, ఆర్వి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ చైర్మన్‌ను సన్మానించిన తీగల గిరిధర్‌రెడ్డి

నూతనకల్,2జులై,ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్‌రెడ్డిని తుంగతురినత మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి మంగళవారం పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా ఉన్న అవకాశాలకు తోడ్పాటు కల్పించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం

రాజాపేట ప్రభాతవార్త:



భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాజాపేట మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ యాదవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల గురించి మంగళవారం తహసిల్దార్ దామోదర్‌కి వినతిపత్రం అందజేశారు. గ్రూప్–1 విషంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 మెయిన్ ఎక్సమ్ అభ్యర్థుల అర్హత పెంచాలని, గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్‌ను ఇవ్వాలని, డీఎస్సినీ వాయిదా వేసి మెగా డీస్సీని ప్రకటించాలని, డీఎస్సీ నియామకాల్లో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కేటాయించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఐరన్ శ్రీధర్, కోలా శ్రీను, టౌన్ అధ్యక్షుడు సంఘం వేణు, యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల, అధికారుల భాగస్వామ్యం మరువలేనిది

## -జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:
జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.





జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు సిహెచ్.నవీన్‌కుమార్(తీన్మార్ మల్లన్న), జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, సమస్యల పట్ల ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో విశేష కృషి చేశారని, జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం మరువలేనిదన్నారు. శాసనమండలి సభ్యులు సిహెచ్.నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ.. బల్వంతరాయ్ మెహతా కమిటీ వలన స్థానిక సంస్థలు ఏర్పడి గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డాయని, గ్రామ సర్పంచుకు ప్రభుత్వానికి అనుసంధాన వ్యవస్థలని అన్నారు. ప్రజల అభిమానం పొందితే తిరిగి ఎన్నిక కావచ్చునని, రైట్ టూ రీకాల్ భవిష్యత్ తరాలకు అవసరమన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలను బలోపేతం చేయడానికి మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని, గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు బాగా కృషిచేసినందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్.శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కోఆప్షన్ మెంబర్లను సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ డాక్టర్ కే.నగేష్, గోల్కొండ లక్ష్మీరాములు, తండ మంగమ్మ, కే.నరేంద్ర గుప్తాతో పాటు జిల్లా పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు మండలం కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమైన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, అలాగే గ్రూప్ వన్ విషంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్‌కి అభ్యర్థులను అర్హత పెంచాలని, అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఎయ్యాలి, అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీసీ ప్రకటించాలని, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ను కేటాయించాలని, వెంటనే జాబ్ క్యాలెండర్లను విడుదల చేయాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, ఉపాధ్యక్షులు కంతుల శంకర్, టౌన్ అధ్యక్షులు భోగి శివ, జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, బీజేపీ నాయకులు, టౌన్ అధ్యక్షులు నందగంగేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కమిటీ కృష్ణ, బీజేపీ టౌన్ సెక్రెటరీ కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, ద్యారపు రమణ, శక్తి కేంద్రం ఇంఛార్జ్ అధ్యక్షులు వడ్డమాని కిషన్, బూత్ అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.



# టీయుడబ్ల్యూజే(ఐజేయు) భువనగిరి కమిటీ సమావేశం

భువనగిరి ప్రభాతవార్త:
టీయుడబ్ల్యూజే(ఐజేయు) భువనగిరి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు భువనగిరి మల్లేశంలు మాట్లాడుతూ.. జూన్ 19,20వ తేదీలలో ఖమ్మంలో జరిగిన యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభల విశేషాలను వివరించారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు, జర్నలిస్టులు, వారి కుటుంబాల ఆరోగ్యం కోసం జిల్లాస్థాయి వైద్య శిబిరం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజేయు జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.విరాహత్ అలీ, కే.రామనారాయణలతో చర్చించి తేదీలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు.



**-తీర్మానాలు**

అర్హులైన జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వం ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని, యూనియన్ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నూతనంగా యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. భువనగిరి కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ భువనగిరి పట్టణ కమిటీలను వేరువేరుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, కే.సోమయ్య, ఎండి.ఇబ్రహీం, కే.మల్లేశం, జిల్లా కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-ప్రింట్ మీడియా కమిటీ**

అధ్యక్షుడు మడికొండ మల్లేశం, ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్, అజీజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఎండి.జమాల్, కోశాధికారి జి.శ్రీధర్, సహాయ కార్యదర్శులు గుర్రాల శివ నాగేందర్, చింతపండు రాజు, ఎండి.సుజాహిత్ ఎన్నికయ్యారు.

**-ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ**

అధ్యక్షులు పాశం నవీన్, ఉపాధ్యక్షులు మెరుగు అనిల్, ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, కోశాధికారి జి.హరిబాబు, సహాయ కార్యదర్శులు వీరవెల్లి రమేష్, నిమ్మల సురేష్ గౌడ్ ఎన్నికయ్యారు.




# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని జూబ్లీ హిల్స్ పెద్దమ్మకు పూజలు

ఆలేరు ప్రభాతవార్త:



ప్రజల హృదయాలను గెలిచి ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎంఎల్ఏ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యువజన నాయకులు గుళ్లెన శివాజీ అన్నారు. మంగళవారం జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీసీ నాయకులు ప్రజాసేవ కొరకు ఎంఎల్ఏగా గెలిచిన బీర్లకు మంత్రి పదవి రావాలని పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో శరత్, శివాజీ, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం పోరుబాట

గుండాల ప్రభాతవార్త:
నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ.. ఇట్టి విషయాన్ని అనేకసార్లు ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ దృష్టికి తీసుకుపోయినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జోక్యం చేసుకొని నూనెగూడెం నుండి ఉప్పల్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామంలోని యువకులను, మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూనం సైదులు, నర్సయ్య, అనసూర్య, తొట్ల రమేష్, అండెం యాదిరెడ్డి, అంజిరెడ్డి, మచ్చ రామచంద్రయ్య, రాంరెడ్డి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తున్న ఆలేరు మున్సిపల్ కమిషనర్

ఆలేరు ప్రభాతవార్త:



గత వారం పది రోజుల నుండి వర్షాలు కురుస్తున్న ఆలేరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో డ్రైనేజీలలో దోమలు చేరి డెంగ్యూ, మలేరియా టైఫైడ్, మెదడు వాపు, సైన్సు తదితర వ్యాధుల నుండి పట్టణ ప్రజలు సజనల్ రోగాలను పడే ప్రమాదం ఉందని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్‌లు ఆరోపించారు. మంగళవారం ఓ ప్రకటన ద్వారా ఈ సందర్భంగా తెలుపుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ లక్ష్మికి గత నాలుగు నెలల నుండి పలు సార్లు చెప్పిన పాటించుకోకుండా మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా బ్లీచింగ్ కానీ ఫినాయిల్ కానీ చల్ల కుండా చోద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఆలేరు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు.

# మేళ్లచెరువు మండల అభివృద్ధే ప్రధాన ఆశయం

### మేళ్లచెరువు మండల అభివృద్ధే ప్రధాన ఆశయం

### ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు



*మేళ్లచెరువు జూలై 2 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలస్థాయి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొటె ్ట పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూప్రతి ఒక్కరు బాద్యతగా, శ్రద్దగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్దే ప్రధాన ఆశయ ంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా స ంక్షేమ పథకాలన్నీ నిరుపేద కుటుంబ లబ్దిదారులకు సక్రమంగా అందాలన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ నిరుపేద కుటుంబ లబ్దిదారులకు సక్రమంగా అందాలన్నారు.పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మండల ప్రజలకు డెంగు ్య, మలేరియా, టైఫాయిడ్, వివిధ రకాల జ్వరాలు, వ్యాధులురాకుండా దోమలను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న సదుపాయాలన్నీ అన్ని గ్రామాల విద్యార్థులు, బాల బాలికలంతా ఉపయోగించుకోవాలని కోరారు. రైతులంతా వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అదిక దిగుబడులను సాధించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి, మండలంలోని సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఎంపిడివో అజ ్గర్ అలీ, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎస్ఐ పరమేష్, మండల వ ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, వివిధ శాఖల అధికారులు, జోగి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వేణుగోపాల్, వాసుదేవరావు, అబ్దుల్ ఫరీద్, నాగేంద్రబాబు, పవన్‌కుమార్, రవీం ద్రనాయక్, గురవారెడ్డి, ఉపేందర్, రామకృష్ణ, రశీద్, నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, గోపి, అబ్దుల్ రహమాన్,చక్రవర్తి, శైలజ, శ్రీనివాస్, భాస ్కర్‌తోపాటు ఎంపిటిసిలు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

---

# జీవించి ఉన్నంతకాలం నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తాం

### ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు

*మేళ్లచెరువు జూలై 2 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారీ స్థాయిలో మంగళవారం జరిగిన పాలకవర్గం వీడ్కోలు సన్మానసభలో ఎంపిపి కొటె ్ట పద్మ సైదేశ్వరరావు దంపతులు మాట్లాడుతూ తాము జీవించి తాము ఇరువురం జీవించి ఉన ్నంత కాలం నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. అవకాశం ఉన్నంత వరకు ప్రజలకు మేలు చేయడమే తమ ప్రదాన ఆశయం అని అన్నారు. తమ పదవీకాలంలో మండలంలోని అన్ని గ్రామాల అబివృద్ధికి, ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలకు మేలు చేయడం కోసం నిరంతరం కృషి చేశామని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పాలకవర్గ సభ్యులకు, వివిద హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిదులకు, ప్రజలకు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వ యంత్రా ంగం, ప్రజా ప్రతినిధులు కలిసి కట్టుగా మండల ప్రజలకు అందించిన సేవలను ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. ఉమ్మడి మేళ్లచెరువు మండలాన్ని అన్ని విదా లుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి ప్రతే ్యక శ్రద్ద తీసుకుంటున్నారని కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని విద్యాభివృద్ధి కోసం, విద్యార్ధులకు ముఖ్యంగా బాలికలకు సౌకర ్యం కోసం మేళ్లచెరువు మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండాలని, ప్రధానంగా కోరుకుంటున్నామని తెలిపారు. ఎంపిపి, జడ్‌పిటి సి, వైస్ ఎంపిపిలను ఎన్నికల సమయం వరకు ఇక్కడ పనిచేసిన ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సే న్‌ను ఘనమైన రీతిలో సన్మానించారు. ఈ సభలో ప్రజా ప్రతి నిధుల, పద ్మ గోవిందరెడ్డి, గోపిరెడ్డి, ఇమ్రాన్, పుష్ప, నవ్య, మంగమ్మ, శివరాణి, పెద శంభయ ్య, రామకృష్ణ, కొండలరావు, నాగమణి, కొండలు, అబా ్బస్, శంక రరెడ్డి, భిక్షం , అబ్రహాం, లక్ష్మి, రవినాయక్, సుమలత, పోరి, మల్లికార్జున్‌రావు, అన్నపూర్ణమ్మ, గురవయ్య, కల్పన, సునీత, పద్మ, లక్ష్మితోపాటు అన్ని శాఖల అది కారులు, ముఖ ్య నాయకులు, పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


---

# అందరి సహకారంతో హుజూర్‌నగర్ మండల అభివృద్ధి చేశా

### ఎంపిపి గూడెపు శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని పార్టీల, ప్రజా ప్రతినిధులతోపాటు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో హు జూర్‌నగర్ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూ డెపు శ్రీనివాస్‌తోపాటు ఎంపిటిసి సభ ్యుల పదవీకాలం 5 సంవత్స రాలు పూర్తి కావస్తున్న సందర్భంగా మంగళవారం వారికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలో అన్ని గ్రామాల్లో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల, గ్రామాల సంక్షేమానికి పాటుపడ్డామన్నారు. ఐదు సంవత్స రాల పదవీకాలంలో ప్రజలకు అట్టడుగు వర్గాలకు అండగా ఉండి అనేక సంక్షేమ పథకాలు అందిం చిన ఘనత తమకే దక్కిందన్నారు. పరిపాలన కాలంలో సహకరించిన జడ్‌పిటిసి, ఎంపిటిసిలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసు ్తన్నామన్నారు. ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సాముల శివారెడ్డి, నాయకులు కట్టా గోపాలరావు, అన్నెం శౌరెడ్డి, చక్కెర వీరారెడ్డి, అరుణ్‌కుమార్, గొట్టె వెంకటరామయ్య, మేకల నాగేశ్వరరావు, గన్నా చంద్రశేఖర్, మామిడి వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, త న్నీరు



మల్లికార్జున్, మచ్చ వెంకటేశ్వర్లు, ముడెం గోపిరెడ్డి, చీకూరి రాజారావు, వల్లభనేని విజయలక్ష్మి, గొట్టెముక్కల నిర్మల, సింగతల సైదమ్మ, శ్రావణ్‌కుమార్, రౌతు వెంకటేశ్వరరావు, మధిర ప్రతాప్‌రెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, సింగారపు సైదులు, కొప్పుల కోటిరెడ్డి, డాక్టర్ పుష్పలత, ఎస్ఐ ముత్తయ్య, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

---

## హుజూర్ నగర్ వార్త

# ఈనెల 4న సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల జూలై 2 ప్రభాతవార్త*



ఈనెల 4న తుంగతుర్తిలో నిర్వహించనున్న సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ నేరేడుచర్లలో మంగళవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సే న్, పివైఎల్ జిల్లానాయకులు వాస కరుణాకర్, నియోజకవర్గ నాయకులు సత్తెమ్మ, పివోడబ్ల్యు మరియమ్మ, నర్స మ్మ, రంగయ్య, లక్ష్మయ ్య, సయ్యద్ రజాక్, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రిలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో మంగళవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామివారి ఆలయ ముఖ మండపం నందు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కార్యనిర్వహణ అధికారి భాస్కరరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ అన్నారు. మంగళవారం బీజేపీ బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి, అనంతరం తహసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కేలండర్‌ను విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో రాబోవు రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, బీజేవైఎం ఆలేరు నియోజకవరగన కన్వీనర్ పాముల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, ఏడుమూల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యేపై పెత్తందార్ల కుట్రలతో నిరసన తెలపడం సిగ్గుచేటు

**వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు భూతం లింగయ్యయాదవ్**



*తుంగతుర్తి, జూలై 2 (ప్రభాతవార్త):* నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, స్నేహశీలి, పేదల పెన్నిధి, దళిత ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అగ్రకుల పెత్తందార్ల కుట్రలకు దగాబడి నమ్ముకున్న సొంత పార్టీ వారే ఎమ్మెల్యేపై నిరసన తెలపడం దారుణమని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు భూతం లింగయ్యయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబద్‌లో ఫోన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యేగా మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో గెలిపించిన చరిత్ర తుంగతుర్తి గడ్డకు ఉన్నదని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో సైతం చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపులో 70వేల మెజార్టీ తీసుకరావడానికి ఎమ్మెల్యే సామేల్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంతో కావాలని మండలాల్లోని కొంతమంది పెత్తందార్లు, భూస్వాముల నాయకుల మాయమాటల్లో పడి, దళిత ఎమ్మెల్యేపై నిరసన తెలపడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రమని, కొత్త నాయకులు వస్తుంటారు, పాత నాయకులు పోతుంటారు కాంగ్రెస్ పార్టీ దృష్టిలో అందరూ సమానులే అన్నారు. కావాలని కొంతమంది స్వార్థ నాయకులు తమ ప్రయోజనాల కోసం దళిత ఎమ్మెల్యేపై విమర్శలు చేయడానికి పూనుకోవడం సరి అయినది కాదని ముందు ముందు ఇటువంటి చర్యలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు ఐకమత్యంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అధికసీట్లు పొందడానికి కృషి చేయాలని కోరారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టే కెమికల్ కంపెనీలపై చట్టపరమైన చర్యలు తప్పవు

**-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



*ప్రభాతవార్త బొమ్మలరామారం:* ప్రజలను ఇబ్బంది పెట్టే కెమికల్ కంపెనీలపై చర్యలతోపాటు కంపెనీలు కూడా మూస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా రామలింగపల్లి వచ్చిన ఎమ్మెల్యేను స్థానిక ప్రజలు కెమికల్ కంపెనీ అరాచకాలు లిఖితపూర్వకంగా ఆయనకు ఫిర్యాదు చేశారు. కెమికల్ కంపెనీల ద్వారా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని, కుంటలు, చెరువుల విషపూరితమైన జలాలుగా మారుతున్నాయని, కంపెనీల నుండి నిత్యం ప్రమాదకరమైన రసాయనాలు ట్యాంకుల ద్వారా ఏకంగా పైపులైన్ల ద్వారా బోర్లు వేసి లోపలికి పంపుతూ మిగిలిన కెమికల్‌ను టాంకర్ రూపంలో స్థానిక చెరువుల్లో వేయడంతో ఆ జలాలను మూగజీవులైన ఆవులు, గేదలు, మేకలు, కుక్కలు తాగి చనిపోయిన సంఘటన ఎన్నో ఉన్నాయని, ఉదాహరణకు పది రోజుల క్రితం బాలాజీ కెమికల్ కంపెనీవారు వదిలిన విష కెమికల్‌ను త్రాగి సుమారుగా 25 గొర్రెలకు పైగా చనిపోగా 50 గొర్రెలకు పైగా అస్వస్థత గురయ్యాయి. ఇంత జరుగుతున్న అధికారులు మా గోసాను పట్టించుకోవడంలేదని మా గ్రామం మా గ్రామ పరిసరాలు విషవాయువులు విష జలాలతో నిండిపోతున్నాయని, రానున్న రోజుల్లో విష వాయువు, విష జలాలు తాగి ప్రజలు రోగాల బారిన పడతారని, మమ్మల్ని, మా గ్రామాన్ని ఈ కెమికల్ బాధ నుండి రక్షించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కంపెనీపై గ్రామ ప్రజలే తీవ్ర ఆరోపణ చేస్తున్నారు. ఇబ్బందులకు గురవుతున్నారు అని లిఖితపూర్వకంగా ఇవ్వడంతో ముందస్తు చర్యగా కంపెనీలపై అధికారులతో తనిఖీ చేయించి ఇబ్బంది ఉంటే కంపెనీ మూసివేస్తామని హెచ్చరించారు. వారి హామీతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మంచినీళ్ల పైపుల ఏర్పాటును పరిశీలించిన చైర్మన్



*తిరుమలగిరి (ప్రభాతవార్త):* మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు జంగాల కాలనీలో మంచినీటి పైప్ లైన్ పగిలినందున కొత్త పైపులైన్ ఏర్పాటు చేయుటకు, అనంతరంలో పలు వీదులలో వర్షం నీరు నిలిచే ప్రాంతాలను మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, కమిషనర్ రామ దుర్గారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వర్షపు నీరు నిలిచే వీధిలో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మించాలని, మంచినీరు లీకేజీ అయ్యేచోట కొత్త గేట్ వాల్లు వేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్




*తిరుమలగిరి (ప్రభాతవార్త):* తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నర్సరీలను మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నర్సరీలు, పట్టణ ప్రకృతి వనాలు సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉన్న నర్సరీలో చెట్లను పెంచాలని, ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించాలన్నారు. మొక్కలను చనిపోకుండా సంరక్షించాలని ఆమె సూచించారు.

# మలేషియాలో కీర్తిరత్న అవార్డు అందుకున్న సుంకరి ఆనంద్ పద్మ

*శాలిగౌరారం (ప్రభాతవార్త):* నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు, సేవారత్న సుంకరి ఆనంద్ పద్మలకు మలేషియాలోని తెలుగు అకాడమీ సుందర ప్రాంగణంలో ఉగాది కీర్తిరత్న అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. సుంకరి ఆనంద్ అనాధలైన మానసకి దివ్యాంగులను గుర్తించి పునరావాసం కేంద్రంలో చేర్పించి మరో జన్మనిచ్చారని తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా అధ్యక్షులు డాక్టర్ ప్రతాప్ అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు కౌశిల్య జువల్, ఫెడరేషన్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు ఎంజేఆర్ వరప్రసాద్, టీఏఎం పూర్వ అధ్యక్షులు అశోక్ కుమార్, బూరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు అవార్డును అందుకున్న ఆనంద్ పద్మలను ప్రశంసించారు.




## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలి

*మద్దిరాల, జూలై 2 (ప్రభాతవార్త):*



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని డీఆర్‌డీవో మదుసుదనా రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వార్షిక సామాజిక తనిఖీలో భాగంగా సంవత్సరంలో మంజూరైన రూ.4కోట్ల24లక్షలలో రూ.2కోట్ల24లక్షల నిధుల తనిఖీ పంచాయతీరాజ్ ఏఈ రికార్డు ఇవ్వనందున తనిఖీ చేయలేదని మిగతా రూ.2కోట్ల24లక్షల మంజూరైన నిధులలో రూ.2,41,303 రికవీర చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శిరీష, లచ్చిరాంనాయక్, లింగారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపీవో రాజేష్ గౌడ్, ఏపీవో వెంకన్న, ఎస్ఆర్పీలు, డీఆర్పీలు, ఈసీ చారి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బారికేడ్లు తొలగించాలని వినతి

*తిరుమలగిరి (ప్రభాతవార్త):*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని 365 బి నేషనల్ హైవే మధ్యలో ఏర్పాటు చేసిన ఇనుప భారీ కెడ్లను వెంటనే తొలగించాలని గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మంగళవారం మున్సిపాలిటీలో మేనేజర్ ఖరీదుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు మధ్యలో బారికేడ్లు ఎత్తుగా నిర్మించడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక క్రాసింగ్ చేసే సమయంలో అనేక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 60 మంది చనిపోయారని 50 మంది వరకు గాయాలయ్యాయని తెలిపారు. బారికేడ్లను తొలగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు.

# సంత వేలం వాయిదా

*తిరుమలగిరి (ప్రభాతవార్త):* తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించవలసిన బహిరంగ సంత వేలం పాట అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూర్య రాములు, కిహసనరన రామదుర్గారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్, నిమ్మల కృష్ణ, ఊడుగు శ్రీను, కందుకూరి రోశయ్య, నలుగురు వేరువేరుగా తై బజార్ డీడీ రెండు లక్షలు, మేకల గొర్రెల సంతకు మూడు లక్షల డీడీలు తీసి మున్సిపాలిటీ ఆఫీసుల సమర్పించారని తెలిపారు. సంత వేలాన్ని తిరిగి ఈనెల 9వ తేదీన మంగళవారం వేలం పాట నిర్వహిస్తామని తెలిపారు. సంత వేలంలోపాల్గొనే వాళ్లు 8వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు డీడీలు మున్సిపాలిటీ ఆఫీసులో సమర్పించాలని తెలిపారు.

## నేడు కట్టంగూర్‌లో ఎమ్మెల్యే వీరేశం పర్యటన

కట్టంగూర్,జూలై 2,ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లో బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమె ్మల్యే వీరేశం చేతులమీదుగా పంపిణీ చేయనున్నారు. అనంతరం మండలంలోని ఎంపిటిసిల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఎంపిటిసిలకు వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరుకానున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే వీరేశం పర్యటనను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేయాల్సిందిగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

మునగాల ప్రభాతవార్త:



మునగాల పోలీస్ స్టేషన్‌ణి మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా నతిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం విధులు నిర్వహించాలన్నారు. స్టేషన్ కేసులకు సంబంధించి రికార్డులు పరిశీలించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్నటువంటి పోలీస్ కోటర్స్‌ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీదర్ రెడ్డి, సీఐ రామ కృష్ణారెడ్డి,ఎస్ఐ అంజిరెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు అధ్యయన నైపుణాల పెంపుపై దృష్టి సారించాలి - రిజిస్ట్రార్

నార్కట్‌పల్లి, జులై 2 ప్రభాతవార్త



మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని సమాజంలో నెల కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అధ్యాపకులు ప్రతి ఒక్కరూ తమ అధ్యయన నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు.మంగళవారం ఎంజియు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, ఎడ్యునల్ ఫౌండేషన్ న్యూఢిల్లి మరియు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ డెవలెప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అధ్యాపకుల ఐదు రోజుల శిక్షణ తరగతులను ఆయన ఓఎస్‌డి టు విసి కొప్పుల అంజిరెడ్డి మరియు టాస్క్ అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.అధ్యాపకులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు నవీనీకరించుకుంటూ విద్యార్థులను జాగ్రత్త పరుస్తూ సమాజానికి పరిశ్రమకు అనుసంధానకర్తలుగా నిలవాలని సూచించారు.సిహెచ్ సుధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ రేఖ, ప్రశాంతి, జయంతి, దుర్గాప్రసాద్, టాస్క్ అధికారులు జి.సుధర్, సుమిత, సునీల్, పవన్ తదితర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మునగాల ప్రభాతవార్త:** సీజన్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్భంగా వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీజన్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాల్సిన బాధ్యత గ్రామాల్లో ఉన్న వైద్య సిబ్బందిపైనే ఉందన్నారు. ప్రధానంగా వర్షాకాల సీజన్‌లో వచ్చేటటు వంటి జ్వరాలు, సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, సరిత, కవిత, సుజాత, వైద్య సిబ్బంది ఆశాల అనిత, వాణి, వనజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో ఘనంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్,జూలై 2,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.లోకసుభిక్షం కోసం ఏడాది పాటు సంకల్పించిన ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమం ఆలయంలో నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఈక్రతువులో భాగంగా 26వ మహాయజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీరామదుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీనారాయణస్వామి వారికి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఉత్సవ విగ్రహాలు, శ్రీకనకదుర్గ అమ్మవారు,శివలింగంతో పాటు హనుమాన్ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం ఎంతో ఫలాన్నిస్తుందన్నారు. ఏకాదశి ఉపవాసం చేసిన ఏకాదశి రోజు హోమం జరిపించిన కోరిన కోరికలు ఈడేరడంతోపాటు శుభ ఫలితాలు కలుగు తాయన్నారు. ఇంతటి మహిమాన్వితమైన యాగాన్ని మన ఆలయంలో నిర్వహించడం విశేషం అన్నారు. వచ్చే తొలి ఏకాదశి తో ఏకాదశి యజ్ఞం ఏడాది పాటు నిర్విఘ్నంగా కొనసాగినట్లు అవుతుందని ఈ సందర్భంగా రెండు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ముక్తి పొందాలని కోరారు. పూజా కార్యక్రమాల్లో రుద్రాభట్ల జితేందర్ శర్మ, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్‌గుప్తా, శ్రీరామ సతీష్ ఉమాభారతి దంపతులు, భక్తులు కొత్త శోభ, ఇల్లందుల మనమ్మ, ఇల్లందుల సంధ్య, బండారు నాగమ్మ,గుడిపాటి పద్మ,మూడుదుడ్ల ఆండాలు, గుండు రూప,ఇల్లందుల రాజ్యం, కాపుగంటి రాజ్యం, లింగంపల్లి ఎల్లమ్మ, కల్పన, ఓరుగంటి రమేష్ గుప్తా పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలందాలి



-అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆదిశగా మహిళా శిశు సంక్షేమ అధికారులు తమ వంతు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖపై జిల్లా అధికారి, సంబంధిత సీడీపోలు, సఖి సెంటర్ సిబ్బంది, ఐసీపీస్, బీఆర్‌బీ కోఆర్డినేటర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్‌లలో పిల్లలకు, గర్భిణీ అలాగే బాలింతలకు అందిస్తున్న సేవలు గురించి తెలుసుకున్నారు. జిల్లాలోని మహిళలకు సంబంధించిన సఖి సెంటర్, మహిళా సాధికారత కేంద్రం, బాలరక్ష, వివకలాంగుల, వయోవృద్ధుల విభాగాలపై సమీక్ష నిర్వహించారు. మహిళా సాధికారత సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే అధికారలు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, సీడీపీఓలు పారిజాత, కిరణ్మయి, శ్రీవాణి, రూప, హేమదేవి, శ్రీజ, డిసిపివో రవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్ కుమార్, సఖి అడ్మిన్ హేమలత, సంకల్ప్ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తడిటరుకు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

డిండి, జూలై 2,ప్రభాతవార్త




విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు బిఆర్‌ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్‌లు డిమాండ్‌చేశారు.

ఈమేరకు మంగళవారం గుండ్లపల్లి మండలం మోడల్ స్కూల్ ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో మరియు కళాశాల సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలతో దూషిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 84 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని, అవినీతి అక్రమలపై ప్రశ్నించిన విద్యార్థులను సిబ్బందిపై దాడులకు సైతం చేయబడుతున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పాఠశాల నిధులపై విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బలుముల ప్రేమ్‌కుమార్,డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్,బిఆర్‌ఎస్వీ,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు కాంపల్లి భాను, బొల్లె అరవింద్, వెంకటేష్, దేవేందర్ ఉన్నారు.

## డిండిలో మంత్రి సీతక్కకు ఘనస్వాగతం

డిండి, జూలై 2,ప్రభాతవార్త

నాగర్‌కర్నూలు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా డిండి మండల కేంద్రము మీదుగా వెళ్తున్న మంత్రి సీతక్కకి డిండి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నారు.ఈ కార్యక్రమంలో యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, మహ్మద్ అబ్దుల్ ఖాదర్,పోల వెంకటేష్, మూడవాత్ భీముడు, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, అవుట మల్లేష్,షేక్ ఉమర్,మహ్మద్ ఖయ్యూమ్, కొంపల్లి వేణు గోపాల్,పొలం ఈశ్వర్,పొలం సురేష్,కానుగుల శ్రీను,కర్నాటి అజయ్,శ్రీకాంత్,రహీమ్,బాబా, షబ్బీర్, యాసిన్, సాయిలు, అలీం, గౌస్, మాధవ్‌గౌడ్, హుస్సేన్, ఆసిఫ్, మసూద్,బాబా, ఫసిన్, సాలయ్య,పర్వతాలు,గెలవయ్య,ప్రసాద్,మోష, డిండి గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంత్రి ఉత్తమ్ నేరేడుచర్లకు రాక

**- టి.యు.ఎఫ్.ఐ.డి.సి పనుల సమీక్ష**



**నేరేడుచర్ల జూలై 2 ప్రభాతవార్త :** రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈనెల 3న నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి మంజూరైన పనులను సమీక్షించనున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి మంగళవారం తెలిపారు. స్థానిక మున్సిపాల్టీ పరిదిలోని శిశుమందిర్ సమీపంలోని ఆర్ 3 కాలువపై రూ.1.30 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు కల్వర్టు, శాంతినగర్ నుండి కమలానగర్ వరకు రూ.2.0 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం, ప్రధాన రహదారి నుండి హిందు స్మశానవాటిక వరకు రూ.1.30 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం, రూ.40 లక్షలతో టౌన్‌హాల్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, మిర్యాలగూడ రోడ్డు నుండి జాన్‌పహాడ్ రోడ్డు వరకు రూ.1.39 కోట్లతో బైపాస్ రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణం, జాన్‌పహాడ్ రోడ్డు నుండి కోదాడ రహదారి వరకు రూ.2.79 కోట్లతో బైపాస్ సిసి నిర్మాణం, రూ.30 లక్షలతో చేపట్టనున్న గ్రంధాలయ భవనం నిర్మాణం, జాన్‌పహాడ్ రోడ్ నుంచి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రూ.52 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, రూ.33 లక్షలతో నిర్మించనున్నసమీకృత మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం, మిర్యాలగూడ రోడ్డు నుండి ఎన్‌టిఆర్ కాలనీ వరకు రూ.38లక్షలతో సిసి రోడ్డు, విద్యుత్ దీపాల నిర్మాణ పనులు, ఆర్ 3 కాలువ నుండి శిశుమందిర్ రహదారిలో రూ.2.84 లక్షలతో చేపట్టనున్న 6 కల్వర్టుల నిర్మాణం, రూ.80లక్షలతో పాత నేరేడుచర్ల డంపింగ్ యార్డ్ అభివృద్ధి పనులు, రూ.65 లక్షలతో బట్టువాని కుంట డంపింగ్ యార్డులో అభివృద్ధి పనులకై మంత్రి సమీక్ష చేయనున్నట్లు తెలిపారు.


# ఏకాదశి పర్వదినం సందర్భంగా
# నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

**- శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం**
**- మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం**



**రాజాపేట ప్రభాతవార్త:** ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషనమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జయ యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరానుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్ఠమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, బల్ల దామోదర్, పెద్ది సంతోష్, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

# ఉత్తమ పారిశుద్ధ్య పట్టణంగా తీర్చిదిద్దుదాం: ఎమ్మెల్యే బిఎల్అర్





**మిర్యాలగూడ, జూలై 2 ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణాన్ని అందరి సహకారంతో ఉత్తమ పారిశుద్ధ్య పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని ఈదులగూడ సమీపంలో గల డంపింగ్‌యార్డు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన పట్టణంలోని వివిధ వార్డు నుండి చెత్త, వ్యర్థాల సేకరణకు ఉపయోగించే వాహనాలను, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ వాహనాల నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని, సక్రమంగా రికార్డు నిర్వహించకపోవడంతో మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. డంపింగ్‌యార్డు అంతా కలియతిరిగి జరుగుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వాహన డ్రైవర్లతో మాట్లాడుతూ ఉద్యోగులు ఎవరికి భయపడకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తే వారికి అండగా ఉంటానన్నారు. డంపింగ్‌యార్డ్‌లోకి వాహనాలు వెళ్లేందుకు దారి అణువుగా లేదని వెంటనే మున్సిపల్ దోజర్లతో వాహనాల రాకపోకలు అనువైన రాదారిని ఏర్పాటు చేయాలని కమిషన్‌కు సూచించారు.

# విద్యాభివృద్ధి అధిక ప్రాధాన్యత

**- అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందాలి**
**- త్వరగా ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి**
**- నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**ప్రభాతవార్త, సూర్యాపేట:** విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఆ దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నూతనకల్, మద్దిరాల మండలాల్లో విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. నూతనకల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నివారణకు మందులు అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది తప్పక విధులకు హాజరుకావాలని అలాగే వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందాలని సూచించారు. హాల్ నందు జరుగుతున్న ఏఎన్ఎం ఆశ వర్కర్ల ట్రైనింగ్ క్లాసులలో కలెక్టర్ సందర్శించి సీజనల్ వ్యాధుల నుండి రక్షించుకొనుటకు తీసుకోవాలని జాగ్రత్తల గురించరి ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్‌ను పరిశీలించి విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌లపై నాణ్యమైన విద్యానందించాలని, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అందుతున్న సౌలతులను అడిగి



తెలుసుకున్నారు. స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలతో కలెక్టర్ పాటలెడు పాడించారు. కేంద్రం నిర్వహణ చూసి కలెక్టర్ మెచ్చుకున్నారు. గ్రామ పంచాయతీని పరిశీలించి గ్రామంలో రోజువారీ పారిశుధ్య పనులు చేపట్టాలని, ఇంటి పన్నులు వసూళ్లలో ముందుండాలని రివిజన్, డిమాండ్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. తదుపరి తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మద్దిరాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాననఇన తనిఖీ చేసి వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలని, గ్రామాల్లో పర్యటించాలని, హై రిస్క్ గ్రామాలను గుర్తించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. జెడ్పి పాఠశాలను సందర్శించి పిల్లలకు మంచి విద్యాబోధన అందించాలని సూచించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరించాలని సూచించారు. తదుపరి శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసి స్టాక్ వివరాలు అలాగే రోజువారీ రైతుల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వ ధరలకంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని అలాగే బోర్డ్‌పై స్టాక్ వివరాలను తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్ కుమార్, తహసిల్దారు శ్రీనివాసరావు, ఆమీన్ సింగ్, జి.పి.కార్యదర్శులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**మద్దిరాల, జూలై 2 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణంలో, తహసీల్దార్ కార్యాలయంతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, మందులు అమ్మినచో కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, స్మార్ట్‌ఫోన్ అమీన్‌సింగ్, ఎంపీఓ రాజేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.